జైలు నుంచే డ్రగ్స్ దందా.. ప్రధాన సూత్రధారి ఓక్రా రిమాండ్

- ఏడు రోజుల కస్టడీ కోరుతూ..
- పిటిషన్ దాఖలు చేసిన పోలీసులు

నాంపల్లి కోర్టులు, మార్చి 19 (నమస్తే తెలంగాణ)/ ఖైరతాబాద్: గోవా జైలులో రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్న నైజీరియన్ దేశస్తుడు ఆంటోనియో ఓబిన్‌టా అలియాన్ ఓక్రాను ప్రొడక్షన్ వారెంట్(పీటీ) పై పంజాగుట్ట పోలీసులు గోవాలోని కొల్వాలే సెంట్రల్ జైలు నుంచి అదుపులోకి తీసుకొని.. మంగళవారం నాంపల్లిలోని మెట్రోపాలిటన్ సెషన్ కోర్టు ఎదుట హాజరుపర్చారు. 14 రోజుల రిమాండ్ విధిస్తూ జడ్జి ప్రేమావతి ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడిని అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. అదేవిధంగా.. నిందితుడిని ఏడు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించాలని కోరుతూ పోలీసులు పిటిషన్‌ను దాఖలు చేశారు. నిందితుడి తరపు న్యాయవాదికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. దేశంలో ఉన్న దాదాపు డ్రగ్స్ ముఠాలకు మత్తు పదార్థాలు సరఫరా చేయడంలో ఓక్రా ప్రధాన సూత్రధారి. జైలు నుంచే డ్రగ్స్ దందా కొనసాగించినట్టు ప్రాథమిక ఆధారాలను అధికారులు సేకరించారు. స్టాన్లీ ద్వారా వచ్చే ఆర్డర్ మేరకు జైలు నుంచే డ్రగ్స్‌ను సరఫరా చేయించినట్టు తెలంగాణ నార్కొటిక్స్ బ్యూరో అధికారుల విచారణలో తేలింది. నెదర్లాండ్స్ నుంచి వస్త్రాల డబ్బాల మధ్యలో డ్రగ్స్‌ను పెట్టి కార్గో విమానాలు, సముద్రమార్గం ద్వారా పుణెకు చేరుతున్నాయి. ఇందులో ఓక్రా పాత్ర కీలకమని న్యాబ్ అధికారులు గుర్తించి, పీటీ వారెంట్‌పై అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో సొరవ్ అనే వ్యక్తి డ్రగ్ సరఫరాకు సహాయకుడిగా వ్యవహరించాడు. ఈ వ్యవహారానికి సంబంధించి నిందితుడి నుంచి మరింత సమాచారాన్ని సేకరించేందుకు కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోర్టును కోరారు.

ఐపీఎల్ మ్యాచ్‌లకు.. పటిష్ట బందోబస్తు

రాచకొండ సీపీ తరుణ్‌జోషి

ఐపీఎల్- 2024 మ్యాచ్ బందోబస్తుపై ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ సీపీ తరుణ్ జోషి, తదితరులు

సిటీబ్యూరో, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో ఐపీఎల్-2024 మ్యాచ్‌లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలిపారు. ఈ నెల 27న సన్‌రైజర్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌కి సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై మంగళవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో డీసీపీలు, ఏసీపీలు, సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌లకు సెక్యూరిటీ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియంకు వచ్చే ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, అవసరమైన పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. టికెట్లు పంపిణీలోనూ ఎలాంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు. మ్యాచ్ జరిగే రోజు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎస్బీ డీసీపీ కరుణాకర్, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ఎస్ఓటీ డీసీపీ నరసింహరెడ్డి తదితర ఏసీపీలు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు.. రూ.16.43 లక్షల నగదు సీజ్

వివరాలు తెలిపిన జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

సిటీబ్యూరో, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో రూ.16.43 లక్షల నగదుతోపాటు రూ.10,250 విలువజేసే ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఇప్పటి వరకు రూ.17,25,311 విలువజేసే వస్తువులను పట్టుకున్నట్లు తెలిపారు. 54.67 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకోగా.. 8 మందిపై ప్రొహిబిషన్ కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

లష్కర్‌లో రూ.20 లక్షలు..

బేగంపేట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉత్తర మండలం, మహంకాళి, మార్కెట్ పోలీసులు కలిసి మంగళవారం రాత్రి టుబాకో బజార్, పాట్‌మార్కెట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అజంతా స్వీట్‌హౌజ్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రాజస్థాన్‌కు చెందిన రమేశ్ వద్ద నుంచి రూ.15 లక్షల నగదు, 120 గ్రాముల నల్లమందును, ప్యాట్నీ

సెంటర్‌లో ఓ కారును తనిఖీ చేసిన పోలీసులు.. రూ.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

రాజేంద్రనగర్‌లో..

బండ్లగూడ: బైక్‌పై వెళ్తున్న యాదగిరి తనిఖీ చేసి వద్ద నుంచి రూ.26 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రూ.25 లక్షల నగదు పట్టివేత..

సుల్తాన్‌బజార్: ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న రూ.25లక్షల నగదును సుల్తాన్‌బజార్ పోలీసులు అనూప్ సోని నుంచి స్వాధీనం చేసుకున్నారు.

'మీ పార్సిల్‌లో నిషేధిత వస్తువులున్నాయంటూ..'

వైద్యురాలి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లు

బంజారాహిల్స్, మార్చి 19: ''మీరు కొరియర్ ద్వారా పంపించిన పార్సిల్‌లో నిషేధిత వస్తువులు ఉన్నాయి.. ముంబై క్రైం బ్రాంచ్ అధికారులు ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేయవచ్చు..'' అంటూ ఓ వైద్యురాలికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు ఆమె అకౌంట్‌లో నుంచి డబ్బులు కాజేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం.10 (సి)లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటున్న డా. గీతిక నూతక్కి వైద్యురాలు. ఈ నెల 17న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాము ముంబైలోని ఫెడెక్స్ కొరియర్ సంస్థ నుంచి కాల్ చేస్తున్నామని, మీరు పంపించిన పార్సిల్‌లో నిషేధిత వస్తువులు ఉన్నాయని తెలిపారు. తాను ఎలాంటి వస్తువులు కొరియర్ ద్వారా పంపించలేదని డా.గీతిక చెప్పారు. అయితే, వెంటనే మీరు ముంబైలోని సైబర్ క్రైమ్ అధికారులతో మాట్లాడాలంటూ సూచించారు. ఆమెను లైన్‌లోనే ఉంచిన నిందితులు.. ముంబై సైబర్ క్రైం హెల్ప్‌లైన్‌కు కనెక్ట్ చేస్తామని చెప్పారు. కొద్ది సేపటి తర్వాత ఓ వ్యక్తి లైన్‌లోకి వచ్చి.. వెంటనే స్కైప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, సైబర్ క్రైం అధికారులు వీడియో కాల్ ద్వారా మాట్లాడుతారంటూ సూచించాడు. యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత ఓ వ్యక్తి లైన్‌లోకి వచ్చి.. మీ ఆధార్ నంబర్, బ్యాంకు అకౌంట్ నంబర్లను పరిశీలించగా.. మనీలాండరింగ్ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ ఇస్లామ్ నవాబ్ మాలిక్ అకౌంట్లకు లింక్ కనిపిస్తున్నదని బెదిరించారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన డా. గీతిక.. తనకు తెలిసిన అధికారులతో మాట్లాడి.. వివరాలు చెబుతానంటూ చెప్పగా.. అతడు అంగీకరించలేదు. వెంటనే జీఆర్ ఆటోమోటివ్ అనే సంస్థ అకౌంట్‌లోకి రూ.46,757 పంపించాలని, ఆర్‌బీఐ అధికారులు మీ అకౌంట్‌ను ఆన్‌లైన్‌లోనే వెరిఫై చేసి 30 నిమిషాల్లోనే డబ్బును తిరిగి జమ చేస్తారని నమ్మబలికారు. తాము చెప్పినట్లు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, వైద్య వృత్తికి కూడా ప్రమాదం ఏర్పడుతుందని బెదిరింపులకు దిగారు. దీంతో ఆందోళనకు గురైన డాక్టర్ వారు చెప్పిన విధంగా రూ.46,757 పంపించారు. ఓ రోజు గడిచినా వారు చెప్పిన విధంగా డబ్బులు వెనక్కి రాకపోవడంతో తాను సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ పోర్టల్‌లో, మంగళవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★Unparalleled Opportunity: Excl Plot in Yamnempet, Ghatkesar Ever Dreamed of a Location that Combines Accessibility with the promise of Growth? This is your moment! Just a Stone's throw from the ORR Warangal Exit, out R/F Plot Offers not just Land, but a Canvas for your aspirations. Rohit Sethi: 9553111111. NT-Raju Yadav

★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ.గజాలు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ.కే. 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా. Gold ఫ్రీ. లి. ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె.కాలర్; డే.ఎంట్రీ; సె.గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

FIELD SUPPORT ENGINEERS

★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, KOTA SRIDEVI KAMATH, W/o. Damodar Rao Kota, R/o. 25-215, Sanjeeva Nagar, Behind Ramalayam, Nandyal, Andhra Pradesh. My Name is Changed as SRIDEVI KOTA. Please consider Mother Name SRIDEVI KOTA is My Son Ananth Gajanana Kamath Passport. NT-328314

CHANGE OF NAME

★I, Smt. KANDHATI BHARGAVI, W/o. Sri K.Bhaskar Reddy, H.No. 8-40/6/2/6, Plot No. 39, Navodaya Colony, Boduppal, Medchal-Malkajgiri Dist.-500 092, T.S. Changed My Name and DOB from SWAPNA AENUGU to KANDHATI BHARGAVI and DOB: 07-06-1983 to 14-04-1985 (As for S.S.C. Certificate before Marriage) and (As for Aadhar Card & Pan Card after Marriage). Both belongs to the same person. NT-328103

★I, VIJITHA.K, W/o. Kondoju Bhaskara Chary, Aged about 35 years, Occupation: House Wife, R/o. H.No. 8-1-17/38/A-1, Kranthi Nagar, Karmanghat, Saroornagar, Ranga Reddy District, TS, Pin-500 079, intending to Changed My Name from VIJITHA.K to KONDOJU SWAROOPA LAXMI for all future purpose. NT-328428

★I, SYED SHAFI ULLAH QUADRI, S/o. Abdul Razzak, Aged about 73 Yrs., Occ: Business, R/o: 14-5-192, Chudi Bazar, Begum Bazar, Hyderabad, that My Name is reelected as SYED SHAFI in some of the Documents. As such, I will be known by SYED SHAFI ULLAH QUADRI, S/o. Abdul Razzak for all My future purposes. NT-328427

★I, GUNJI SIRISHA, W/o. Gunji Anjaneyulu, R/o. 5-4-633/1, Plot No. 69, Kamala Nagar, Vanasthalipuram, Hayathnagar, Ranga Reddy District, T.S-500 070. I have Change My Name from T SIREESHA to GUNJI SIRISHA, W/o. Gunji Anjaneyulu for all purposes. NT-327969

★I, RYAN ROHIT KUMAR AMMISETTI, S/o. AL Raja, R/o. H.No. 7-2-49/5/16/1, Methodist Church Compound, Sanath Nagar, Hyd-18, Telangana, have Changed My Name as CHETALLA RYAN ROHIT. NT-327971

LOST

★I, OM PRAKASH AJAYA SHARMA, S/o. Om Prakash (Late). Lost My Passport No: N909869 while shifting My Residence. If found, please Call: 9000180608. NT-8760

★I, CHIKKALA SREERANGA, S/o. Ch.Venkata Rao, Aged 42 yrs., R/o. H.No. 16-11-310/9/201, Flat No. 201, Dhanalaxmi Apts., Saleem Nagar, Malakpet, Hyd-500 036, T.S. On 10-03-2024 have Lost/misplaced My Passport No. G2856140, issued on 16-04-2007, Expiry Date 15-04-2017, while I was travelling in bus from Nampally to Malakpet and it was not traced out beyond and recovery. NT-327968

★I, SURAMPUDI SWARAJYA LAKSHMI, W/o. Mullapudi Venkata Rama Sesha Sai, R/o. 1-1-575, Flat No. 101, Prashasti Abodes, Musheerabad, Hyd. Lost My Original Indian Passport No: Q358653 while shifting Residence. If found, Cont: 9492052254. NT-328427

★I, MOHAMMED KHAJA HUSSAIN, S/o. Mohammed Saheb Hussain, R/o. H.No. 5-68/2, Narkhuda (V), Shamshabad (M), Ranga Reddy Dist., TS. That I Lost My Educational Original Marks Memos of SSC No: 0043024 on 01-03-2024, at Narkhuda Bus Stand area. If any found, please Call: 9848610366. NT-328427

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

ఆర్టీసీ క్రాస్‌రోడ్, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, పంజాగుట్ట : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | బి.హెచ్.ఇ.ఎల్, పటాన్‌చెరు : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పోగొట్టుకున్న నగలు..రెండు గంటల్లో అప్పగించారు..

శభాష్ బాచుపల్లి పోలీసులు

దుండిగల్, మార్చి 19: బాచుపల్లి పరిధిలో ఓ మహిళ తన నగల సంచి పోగొట్టుకున్నది. ఫిర్యాదు చేసిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో రెండు గంటల వ్యవధిలోనే సంచిని గుర్తించి బాధితురాలికి అప్పగించారు. దీంతో పోలీసుల పనితీరును స్థానికులు ప్రశంసించారు. ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన తిరుమల కవిత మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో ప్రగతినగర్‌లో నివాసముంటున్న తన కూతురు వద్దకు ఆర్టీసీ బస్సులో వచ్చింది. ప్రగతినగర్‌లోని విజేత సూపర్ మార్కెట్ వద్ద చేతిలో మూడు బ్యాగులు పట్టుకొని బస్సు దిగిన కవిత.. తన కూతురు ఇంటికి వెళ్లింది. ఇంటికి వెళ్లిన తర్వాత చూసుకోగా.. 4 తులాల బంగారు నగలు ఉన్న చిన్న బ్యాగు కనిపించలేదు. వెంటనే ఆమె బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు వెంటనే సీసీ కెమెరాలను పరిశీలించారు. కవిత మూడు బ్యాగులతో బస్సు దిగినట్టు గుర్తించారు. బస్టాపులో ఓ బ్యాగును మరిచిపోయి, రెండు బ్యాగులతోనే ఇంటికి వెళ్లినట్టు గుర్తించారు.

బస్టాపులో మరిచిన బ్యాగును పారిశుధ్య కార్మికుడు తీసినట్లు తేలింది.

పోగొట్టుకున్న నగల బ్యాగును బాధితురాలికి అప్పగిస్తున్న బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్

దీంతో సదరు కార్మికుడిని విచారించగా బ్యాగును పోలీసులకు అప్పగించాడు. బంగారు నగలు కలిగి ఉన్న బ్యాగును బాధితురాలు కవితకు అప్పగించారు. కేవలం రెండు గంటల వ్యవధిలోనే పోగొట్టుకున్న నగల బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించిన పోలీసులను స్థానికులు ప్రశంసించారు. పోలీసు ఉన్నతాధికారులు సైతం బాచుపల్లి పోలీసులను అభినందించారు.

ఆఫీసులో నగదు చోరీ

బంజారాహిల్స్, మార్చి 19: ప్రైవేటు సంస్థ కార్యాలయంలోని అల్మారాలో దాచిన నగదు చోరీకి గురైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ నివాసి సునీల్ సింగ్ బంజారాహిల్స్ రోడ్ నం. 11లోని స్కాన్ ఎనర్జీ అండ్ పవర్ లిమిడెట్‌లో ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 16న సంస్థకు చెందిన రూ.6.70 లక్షల నగదును ఆఫీసులోని అల్మారాలో దాచిన సునీల్ సింగ్.. తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. సోమవారం మధ్యాహ్నం ఆఫీసుకు వచ్చి చూడగా.. అల్మారా తాళాలు పగలగొట్ట ఉన్నాయి. సునీల్ సింగ్ మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆయుధాలు డిపాజిట్ చేయండి

రాచకొండ సీపీ, తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆయుధాల లైసెన్స్ కలిగిన వారు తమ వద్ద ఉన్న ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో, లేదా ఆయుధాల డీలర్ల వద్ద ఈ నెల 25వ తేదీ వరకు డిపాజిట్ చేయాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేశారు.

మంగళ, ఆదివారాల్లో.. సింధ్‌దుర్గ్‌కు ఫ్లైట్

సిటీబ్యూరో, మార్చి 19(నమస్తే తెలంగాణ): పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా శంషాబాద్ ఎయిర్ పోర్టు వినూత్నరీతిలో పౌర విమానయాన సేవలందిస్తోంది. తాజాగా, మహారాష్ట్రలోని సముద్రతీర ప్రాంతమైన సింధ్‌దుర్గ్ జిల్లా పర్యాటక సోయగాలను హైదరాబాద్‌తోపాటు, దక్షిణాది యాత్రికులు ఆస్వాదించేలా ప్రత్యేక విమాన సేవలను ప్రారంభించింది. ఇందుకోసం ఫ్లై 91 ఎయిర్‌లైన్స్ సహకారంతో హైదరాబాద్ నుంచి సింధ్‌దుర్గ్ వెళ్లేందుకు కొత్త విమాన సేవలను మంగళవారం అందుబాటులోకి తీసుకువచ్చింది. దేశంలోని టైర్-2, టైర్-3 నగరాలకు స్వల్ప దూరం ప్రయాణించే విమానాలను అనుసంధానం చేసే క్రమంలో తాజాగా.. ఈ ప్రత్యేక ఎయిర్‌లైన్స్ ప్రారంభించినట్లుగా జీఎంఆర్ విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. ప్రతి మంగళ, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి ఉదయం 9.55 గంటలకు బయలుదేరి 11.40 వరకు సింధ్‌దుర్గ్ చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరుగు ప్రయాణం ఎస్‌జీ616 సింధ్‌దుర్గ్ నుంచి హైదరాబాద్‌కు 12.10 గంటలకు బయలుదేరి, 13.55 గంటలకు హైదరాబాద్ చేరుకునేలా విమాన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. సింధ్‌దుర్గ్ ప్రకృతి అందాలకు, సముద్ర సోయగాలకు, ఎంతైన కొండల ప్రాంతంగా, సాహస యాత్రలకు అనువుగా ఉంటుందని, సింధ్‌దుర్గ్ ప్రాంతానికి ఇటీవల పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నట్లుగా జీఎంఆర్ వర్గాలు పేర్కొన్నాయి.

అతివేగానికి యువకుడి బలి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 19: ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ సమీపంలో కారు బోల్తా పడి ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన క్షతిరాజ్ (24) వరంగల్‌లోని ఎన్ఐటీలో చదువుతున్నాడు. స్నేహితుడి ఇంటర్వ్యూ నిమిత్తం కారును అద్దెకు తీసుకుని.. నలుగురు స్నేహితులతో పాటు క్షతిరాజ్ నగరానికి వచ్చాడు. సోమవారం అర్ధరాత్రి తార్నాక నుంచి అడిక్‌మెట్ వైపు వెళ్తుండగా.. అతి వేగంతో ఉన్న కారు పల్టీలు కొట్టింది. ఈ దుర్ఘటనలో క్షతిరాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడిని హత్యచేసిన నిందితుడి అరెస్టు

చిక్కడపల్లి, మార్చి19: బండరాయితో కొట్టి.. దారుణంగా హత్య చేసిన నిందితుడిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. బుధవారం చిక్కడపల్లి ఏసీపీ ఎల్. రమేశ్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య వివరాలను వెల్లడించారు. మృతుడు శాస్త్రి గోపాల్ అలియాస్ గోపాల్‌రెడ్డి(72) బాగ్‌లింగంపల్లిలో పుట్‌పాత్‌పై ఉంటూ.. స్థానికంగా కూరగాయల షాపులో హెల్పర్‌గా పనిచేశాడు. పుట్‌పాత్‌పై అతడితో పాటు సూర్యపేటకు చెందిన చేకూరి నరేందర్(40) కూడా ఉంటున్నాడు. శాస్త్రి గోపాల్ కొద్ది రోజుల నుంచి అక్కడి పుట్‌పాత్‌పై నరేందర్‌ను పడుకోనివ్వడం లేదు. నరేందర్‌కు చెందిన వస్తువులను కూడా తీసివేయాలని చెప్పడంతో.. అప్పటి నుంచి నరేందర్ అతడిపై పాగ పెంచుకున్నాడు. మద్యానికి బానిసైన నరేందర్ ఈ నెల 17వ తేదీ రాత్రి శాస్త్రిగోపాల్‌ను బండరాయితో కొట్టి చంపాడు. హత్య చేసిన తరువాత నిందితుడు పారిపోవడంతో ప్రత్యేక బృందాలు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహాయంతో అతడిని పట్టుకున్నారు. నరేందర్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

వివరాలను వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఏసీపీ రమేశ్

తనపై నమోదైన కేసును కొట్టేయండి

హైకోర్టును ఆశ్రయించిన కల్వకుంట్ల కన్నారావు

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): భూకబ్జా, హత్యాయత్నానికి పాల్పడ్డానంటూ తనపై ఆదిభట్ల పోలీసు స్టేషన్‌లో అక్రమంగా కేసు నమోదు చేశారని, ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ కల్వకుంట్ల కన్నారావు అలియాస్ తేజేశ్వర్ రావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.సుజన మంగళవారం విచారణ పూర్తి చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తీర్పును ప్రకటిస్తామని హైకోర్టు వెల్లడించింది.

నాగోల్‌లో దారుణ హత్య

వివాహేతర సంబంధమే కారణమని భావిస్తున్న పోలీసులు

పీఎస్‌లో లొంగిపోయిన నిందితుడు..!

మన్సూరాబాద్, మార్చి 19: నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణంగా తెలుస్తున్నది. హత్య చేసింది కూడా మృతుడికి స్నేహితుడేనని తెలిసింది. నిందితుడు కూడా పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, బండ్లగూడలోని ఈశ్వర పురికాలనీకి చెందిన డేరంగుల మల్లికార్జున్ (28) డ్రైవర్. ఏడేండ్ల కిందట ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు.